సాక్షి
మెదక్
ఆదివారం । 3 । సెప్టెంబర్ । 2023



గుండెల్లో గూడు కట్టుకుంటాం
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి కొల్లూరులో డబుల్ ఇళ్ల పత్రాలను శనివారం మంత్రి హరీశ్‌రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 8లో



మత్తులో విచక్షణ కోల్పోయిన తండ్రి
మద్యం మత్తులో ఓ కన్నతండ్రి విచక్షణ కోల్పోయి ప్రవర్తించడంతో 45 రోజుల పసికందు మృతి చెందాడు. 8లో

అభ్యంతరాలుంటే తెలపాలి
మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని కేజీబీవీల్లో కాంట్రాక్ట్ పద్ధతిన బోధించేందుకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను డీఈఓ కార్యాలయంలో ఉంచామని డీఈఓ రాధాకిషన్ తెలిపారు. వెబ్‌సైట్‌లో కూడా పొందుపర్చామని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆదివారం మధ్యాహ్నం 2గంటల్లోపు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

దుర్గమ్మ నగలపై దుమారం

ఏడుపాయల వనదుర్గ ఆలయ నగల తరలింపు ఘటనలో ఈఓ శ్రీనివాస్ వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. అమ్మవారి నగలను స్వయంగా ఇంటికి తీసుకువెళ్లిన ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది. నిబంధనలు పాటించకుండా, పాలకవర్గం అనుమతి లేకుండా ఆభరణాలను ఇంటికి తరలించడంపై ప్రతిపక్షాలతో పాటు పాలకవర్గ సభ్యులు మండిపడుతున్నారు. - మెదక్/పాపన్నపేట

- చర్చనీయాంశమైన ఆభరణాల వ్యవహారం
- నిబంధనలు పాటించలేదంటున్న అధికారులు
- విమర్శలకు కేంద్రంగా ఈఓ తీరు



సమాచారం లేకుండా..
వనదుర్గా దేవీ అమ్మవారికి భక్తులు సమర్పించిన ఆభరణాలను కరిగించేందుకు 2020 జూన్ 4న హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ నెల 1న పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా, కనీస భద్రత లేకుండా ఆలయ ఈఓ శ్రీనివాస్ రాత్రిపూట వాహనంలో ఆభరణాలను తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆయన ఇంటి వద్ద భద్రత కల్పించారు. శనివారం ఉదయం మెదక్ చేరుకున్న దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్, ఇతర అధికారులు.. ఆభరణాలను ఎప్పుడు హైదరాబాద్ తీసుకువెళ్లారు.. తీసుకువచ్చే సమయంలో ఆలయ చైర్మన్‌కు సమాచారం ఇచ్చారా.. వాటికి ఇన్సూరెన్స్ ఉందా..? అంటూ ఆరా తీశారు. మరోవైపు ఆభరణాల తరలింపులో తమకు సమాచారం లేదని, పాలకవర్గానికి నోట్ ఫైల్ పెట్టకుండా చేయడం సరి కాదని ఆలయ చైర్మన్ బాలాగౌడ్ అన్నారు. కాగా ఆలయానికి సంబంధించిన ఆభరణాలను మెదక్‌లో తూకం వేసినప్పుడు 72 కిలోల 380 గ్రాములుగా తూకం చూపించిందని, హైదరాబాద్‌లో తూచినప్పుడు 133 గ్రాములు తేడా ఉన్నట్లు తెలిసింది. దీనిపై ఆభరణాల తనిఖీ అధికారిణి అంజనాదేవి మాట్లాడుతూ.. త్రాచులో తేడాతో కొన్ని గ్రాములు మారుతుందని సమాధానం ఇచ్చారు.

బదిలీ అయినా..
దేవాదాయ శాఖ ఆరునెలల క్రితం 317 జీఓ ప్రకారం ఈఓ శ్రీనివాస్‌ను వేరే చోటుకు బదిలీ చేసి, ఆయన స్థానంలో రవికుమార్‌ను కేటాయించింది. కొత్త ఈఓకు బాధ్యలు అప్పగించకుండా నాలుగు నెలల పాటు కావాలనే పక్కన పెట్టి, తాను ఈఓగా కొనసాగేందుకు స్పెషల్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు సమాచారం. ఆలయంలో జరిగే అక్రమాలపై ప్రశ్నించిన వారిపై తిరగబడతాడని, 2020లో ఆలయంలో చోరీ జరిగినా.. చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. పాలకవర్గ నిర్ణయాలను పరిగణలోకి తీసుకోకుండా సొంతంగా వ్యవహరిస్తాడని, లడ్డూ, పులిహోరా, ప్రసాదాల్లో అవినీతి నెలకొందని, కొబ్బరి కా యలు, దీపాంతుల టెండర్ నిర్ణయం ఆయన కనుసన్నల్లోనే జరుగుతుందని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరగడం, మద్యం సేవించి భక్తులు నదిలో దిగి మృత్యువాత పడుతున్నా భద్రత చర్యలు చేపట్టడంలేదనే ఆరోపణలున్నాయి.

నిబంధనలకు లోబడే...
ఏడుపాయల వనదుర్గ ఆలయ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తిస్తున్నా. ఈఓగా వచ్చిన వారికి చార్జ్ ఇవ్వలేదనడం సరైంది కాదు. ఉన్నతాధికారులు చెప్పినట్లుగా నడుచుకున్నా. ఆలయ పరిసరాల్లో కొబ్బరికాయలు, మద్యం అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకుంటా.
- శ్రీనివాస్, ఈఓ, ఏడుపాయల దేవస్థానం

ఫిర్యాదు చేస్తామన్న దేవాదాయ శాఖ ఆర్‌జేసీ
మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయానికి సంబంధించిన ఆభరణాల వ్యవహారంపై దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆర్‌జేసీ రామకృష్ణారావు తెలిపారు. శనివారం ఆభరణాల తనిఖీ అధికారిణి అంజనాదేవి, ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్‌లు, దేవాదాయ శాఖ మెదక్ విభాగ పరిశీలకుడు రంగారావు మెదక్ చేరుకొని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్‌జేసీ రామకృష్ణారావు మాట్లాడు తూ.. మొత్తం 2 కిలోల 271 గ్రాముల బంగారం, 133 కిలోల 391 గ్రాముల వెండి ఆభరణాలను మూడేళ్ల క్రితం కరిగించడానికి ఆలయ ఈఓ హైదరాబాద్‌లోని దేవాదాయ విభాగానికి తీసుకెళ్లారని, వాటిని తీసుకువచ్చే క్రమంలో ఈఓ శ్రీనివాస్ నిబంధనలు పాటించలేదని అన్నారు. పాలకవర్గానికి సమాచారం లేకుండా తన ఇంటికి తీసుకువెళ్లడం సరికాదని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతామన్నారు. దీనిపై ఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి బంగారం, వెండిని తీసుకొని మెదక్ వచ్చేసరికి రాత్రి అయిందని, ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌కు ఫోన్ చేస్తే జ్వరంగా ఉందని.. రాత్రి సమయంలో బ్యాంకులో పెట్టేందుకు వీలు లేదని చెప్పడంతో ఇంటి వద్దకు తీసుకెళ్లానని తెలిపారు. విషయాన్ని జిల్లా ఎస్పీకి చెప్పడంతో బందోబస్తు ఇచ్చారని, ఉదయం 7 గంటలకు బ్యాంకుకు తీసుకువచ్చానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

బ్యాంక్ లాకర్‌లో భద్రం
మెదక్ కలెక్టరేట్: అధికారుల సమక్షంలో ఏడుపాయల అమ్మవారి బంగారం, వెండిని శనివారం మెదక్‌లోని ఇండియన్ బ్యాంకు లాకర్‌లో భద్రపర్చినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. మూడేళ్ల క్రితం అమ్మవారి ఆభరణాలను అందరి సమక్షంలోనే మిల్ట్‌కోసం తీసుకువెళ్లామని అన్నారు. ఈనెల 1న సిబ్బందితో వెళ్లి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల సమక్షంలో తిరిగి బ్యాంకు లాకర్‌లో భద్రపరిచినట్లు ఆయన స్పష్టం చేశారు.

న్యూస్‌రీల్

వీక్లీ పరేడ్‌తో ఫిజికల్ ఫిట్నెస్
- అదనపు ఎస్పీ మహేందర్



పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

మెదక్ మున్సిపాలిటీ: వీక్లీ పరేడ్‌తో సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్ లభిస్తుందని, సమయం దొరికినప్పుడల్లా సిబ్బంది, అధికారులు వ్యాయా మం చేయాలని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద అధికారులు, సిబ్బందికి పరేడ్ నిర్వహించారు. కార్యక్రమంలో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, హోంగార్డ్, సిబ్బందికి ఆరమ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు అచ్యుతరావు, నాగేశ్వర్‌రావు, నరేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం



మాట్లాడుతున్న జడ్జి లక్ష్మీశారద

మెదక్: రాజీ మార్గమే రాజమార్గమని, కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ చక్కని వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని మాట్లాడారు. ఈనెల 9 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కోసం అన్ని కోర్టుల్లో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ ఏర్పాటు చేశామన్నారు. కక్షిదారులు పాల్గొని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం
మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, రెన్యువల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పా ఠశాలలు, కళాశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సహకరించాలన్నారు. డిసెంబర్ 31 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్టాక్ వివరాల నమోదు తప్పనిసరి
పాపన్నపేట(మెదక్): ఎరువుల విక్రయాల వివరాలను తప్పకుండా ఈపాస్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. శనివారం ఆయన పాపన్నపేటలోని ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. ఈపాస్ తోనే ఎరువుల విక్రయాలు జరపాలని, రికార్డులను సక్రమంగా ఉంచాలన్నారు. దుకాణ నిర్వాహకులు ఎరువులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆయనతో ఏడీఏ విజయనిర్మల, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

పత్తి పంట పరిశీలన
అల్లాదుర్గం(మెదక్): మండలంలోని చేవెళ్ల గ్రామంలో పత్తి పంటను శనివారం జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ పరిశీలించారు. మొక్క ఎదుగుదలను బట్టి, పూలు, పిందె, కాయ దశలో 3 నుంచి 4సార్లు నత్రజని, పొటాష్‌ను పిచికారీ చేయాలని, రసం పీల్చే పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, విస్తరణ అధికారి మహేష్, రైతులు నర్సింలు, శ్రీశైలం, నర్సయ్య పాల్గొన్నారు.

'మూడోసారి అధికారంలోకి వస్తాం'
రామాయంపేట(మెదక్): మూడోసారి మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నార్సింగి మండల కేంద్రంలో పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చాయంటే నాయకులు ప్రజల వద్దకు వస్తారని, మోసపూరిత హామీలతో మభ్యపెడతారని, ప్రజలు వాటిని నమ్మొద్దని అన్నారు. 50 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందో నిలదీయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బక్కి వెంకటయ్య, నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
- వెంకటాపూర్ కెలో రెండో విడత గొర్రెల పంపిణీ

నిజాంపేట(మెదక్): బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా శనివారం వెంకటపూర్ (కె) గ్రామంలో 12 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వెంకటాపూర్(కె) ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, రూ.5 లక్షలతో చేపట్టిన మహిళా భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం శౌకత్‌పల్లి పంచాయతీ పరిధిలో పర్యటించి, గిరిజనలతో కలిసి నృత్యం చేశారు. పంచాయతీ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధికి రూ.15లక్షలు అందిస్తానన్నారు. కొండపోచమ్మ సాగర్ ద్వారా రామాయంపేట కెనాల్‌కు వచ్చిన సాగునీటికి బచ్చురాజుపల్లి శివారులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, 24 గంటల విద్యుత్ ఇవ్వడంలేదని ఆరోపించారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కాంగ్రెస్, బీజేపీ నుంచి సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమరసేనారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు అనిల్ కుమార్, చంద్రవర్ధిని, అనూష, లద్ధ ప్రీతి, గేమ్సింగ్, అరుణ్, ఎంపీటీసీలు బాల్ రెడ్డి, సురేష్, సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి, బాపు రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, బాబు, నాయకులు దయాకర్, రాజేందర్, ఆకుల మహేష్, అబ్దుల్ అజీజ్, నాగరాజు, సంగుస్వామి, లక్ష్మణ్, మావురం రాజు, రంజిత్ గౌడ్, దర్మారెడ్డి, మహిపాల్, అబ్దుల్ పాషా, మహేష్, వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ కె గ్రామంలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

రెగ్యులరైజ్ చేయాలని వినతి
మెదక్ మున్సిపాలిటీ: ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని మెదక్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ శ్రమకు తగిన వేతనం అందడంలేదని, దీంతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులరైజ్ చేసి సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు చిత్తారి శ్రీనివాస్, ఆందోల్ నాగరాజు, సంజీవ్, శ్యామ్‌సుందర్, కార్మికులు పాల్గొన్నారు.

సంపద వనాలపై దృష్టి పెట్టండి

- కలెక్టర్ రాజర్షిషా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో సంపద వనాల పెంపుపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎంపీడీఓలు, ఏపీఓలు, అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కలెక్టర్ వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎంపిక చేసిన 70 ప్రాంతాల్లో మామిడి, సీతాఫలం, దానిమ్మ, అల్లనేరేడు, చింత, వేప, పనస, ఉసిరి లాంటి మొక్కలు నాటాలన్నారు. మెదక్, కొల్చారం, నర్సాపూర్, కొడిపల్లి మండలాల్లో ఖాళీ స్థలాలను సంపద వనాల కోసం గుర్తించాలన్నారు. బోరు మోటార్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీడీఓలకు సూచించారు. జిల్లా నుంచి 10 వనాలు ఎంపిక చేసి జనవరి 26న అవార్డులు ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, డీపీఓ సాయిబాబా, పీఆర్ఈఈ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓలు, ఏపీఓలు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

15న వాయుసేన రిక్రూట్‌మెంట్ ర్యాలీ
అగ్నిపథ్ స్కీంలో భాగంగా వాయుసేనలో క్లరికల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 15న రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ర్యాలీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన యువకులు అర్హులని, ఎంపికైన వారు నాలుగేళ్ల పాటు పనిచేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ప్రతీ 25 శాతం మందిని కొనసాగించే అవకాశం ఉంటుందన్నారు. బేగంపేటలో ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో జరిగే ర్యాలీకి అభ్యర్థులు హాజరు కావాలని, పూర్తి వివరాలకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నాగరాజును సంప్రదించాలన్నారు.

పక్కాగా జాబితా..
వెల్దుర్తి(తూప్రాన్): ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మాసాయిపేట మండలం రామంతాపూర్‌లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణను క్షుణ్ణంగా పరిశీలించాలని, జాబితాలో మార్పులు, చేర్పులు పకడ్బందీగా చేయాలన్నారు. జాబితా తయారీలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌లో అలసత్వం ప్రదర్శించవద్దని అన్నారు. కలెక్టర్‌తో తహసీల్దార్ జ్ఞానజ్యోతి, గిర్దావర్ ధన్‌సింగ్ సిబ్బంది ఉన్నారు.

పీహెచ్‌సీ భవనం పరిశీలన
మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నూతనంగా చేపడుతున్న పీహెచ్‌సీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షిషా అధికారులు ఆదేశించారు. నాణ్యత లోపం లేకుండా చూడాలని, ఈ నెల 15లోగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయనతో సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, డీటీ శ్రీకాంత్, డాక్టర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు
మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని 579 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 10,256 నూతన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఓటరు జాబితా పరిశీలన పక్కా చేపడుతున్నామని, ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులపై ప్రతిరోజు నివేదిక అందించాలని, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ, ఆర్డీఓలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

దళితబంధు నిరంతర ప్రక్రియ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేశ్

- అదనపు కలెక్టర్ రమేశ్

పెద్దశంకరంపేట(మెదక్): దళిత బంధు నిరంతర ప్రక్రియ అని, జిల్లాలో అర్హులందరికీ అందేలా చూస్తామని అదనపు కలెక్టర్ రమేశ్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలానికి 136 యూనిట్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మీ, జిల్లా వెటర్నరీ అధికారి విజయశేఖర రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి నర్సయ్య, డీఎఫ్ఓ రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, తహసీల్దార్ గ్రేస్‌బాయి, సర్పంచ్ సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు దత్తు, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, ఎంపీటీసీ వీణ, ఎస్ఐ.బాలరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యదర్శుల పని తీరు నమోదు
రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలో కార్యదర్శుల పని తీరును శనివారం అదనపు కలెక్టర్ రమేశ్ పరిశీలించారు. నాలుగేళ్ల సరీ్వస్ పూర్తి చేసుకున్న 11 మంది కార్యదర్శుల పనితీరును నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

చర్యలకు ఆదేశం
పెద్దశంకరంపేట(మెదక్): విధులకు సక్రమంగా హాజరుకానీ వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రమేశ్ జిల్లా వైద్యాధికారికి ఫోన్‌లో ఆదేశించారు. శనివారం మండల ఆస్పత్రిని తనిఖీ చేసి, వైద్యులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు డుమ్మా కొట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రతాప్‌సింగ్



ప్రతాప్‌సింగ్ రాథోడ్

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా వెల్దుర్తి ఉన్నత పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం సాంబయ్య తెలిపారు. ఈ నెల 5న హైదరాబాద్‌లో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. పాఠశాల ఖ్యాతిని పెంచిన ప్రతాప్‌సింగ్‌ను అభినందించారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడిన సర్పంచ్



మాట్లాడుతున్న సర్పంచ్ అశోక్

చేగుంట(తూప్రాన్): బెంగుళూర్‌లో జరిగిన టీబీ ముక్త్ పంచాయత్ వర్క్ షాప్‌లో మాట్లాడినట్లు చిన్నశివునూర్ సర్పంచ్ అశోక్ తెలిపారు. దక్షిణ రాష్ట్రాల టీబీ ముక్త్ పంచాయత్ వర్క్‌షాప్ కార్యక్రమంలో జిల్లా నుంచి అశోక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం మెరుగునకు తీసుకోవాల్సిన అంశాలపై వివరించినట్లు తెలిపారు.

సెకండ్ ఏఎన్‌ఎంల సమ్మెకు మద్దతు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ కలెక్టరేట్: సర్వీస్ రెగ్యులరైజ్ కోసం పోరాడుతున్న సెకండ్ ఏఎన్‌ఎంలకు అండగా ఉంటామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ వద్ద సెకండ్ ఏఎన్‌ఎంలు చేస్తున్న దీక్షకు శనివారం మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను అవస్థల పాలు చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందించే ప్రయోజనాలు, సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, ఒంటరి రాజేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సారా శ్యాంసుందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిబంధనలు పాటించాలి

సిద్దిపేటకమాన్‌: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ ఎన్‌.శ్వేత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. సిద్దిపేట, గజ్వేల్‌, దుబ్బాక, హుస్నాబాద్‌, చేర్యాల పట్టణాల్లో కొంతమంది నంబర్‌ ప్లేట్‌ లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో జిల్లాలో జనవరి నుంచి ఇప్పటివరకు 4,875 మంది వాహనదారులు ఆర్టీఓ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్‌ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

కరెంట్‌ షాక్‌తో ఎద్దు మృతి

సదాశివపేట రూరల్‌ (సంగారెడ్డి): మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన పెద్దాపురం లక్ష్మయ్య తన ఇంటి దగ్గర కట్టేసి ఉంచిన ఎద్దు శుక్రవారం రాత్రి తాడు తెంపుకుని వెళ్లిపోయింది. శనివారం ఉదయం దాని కోసం వెతుకుతుండగా గ్రామ శివారులో ట్రాన్స్‌ఫారం వద్ద విద్యుదాఘాతానికి గురై మృతిచెంది ఉంది. సుమారు రూ.70వేల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు. కాగా, సంఘ సేవకులు సతీష్‌ అతన్ని పరామర్శించి రూ 20వేల ఆర్థిక సాయం అందజేశారు.

గుండెపోటుతో కూలీ మృతి

శివ్వంపేట(నర్సాపూర్‌): గుండెపోటుతో కూలీ మృతిచెందిన సంఘటన మండల కేంద్రం శివ్వంపేటలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన మియ్యాడి రాములు(50) కూలీ పనులు చేస్తుంటాడు. శనివారం ఓ ఫర్టిలైజర్‌ దుకాణం వద్ద లారీ నుంచి యూరియా బస్తాలు దించడానికి వెళ్లాడు. పని పూర్తయ్యాక కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీప వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించగా రాములు అప్పటికే మృతిచెందాడు.

బాడీ బిల్డింగ్‌లో ప్రతిభ

సదాశివపేట(సంగారెడ్డి): ఢిల్లీలో జరిగిన నార్త్‌ ఇండియా బాడీ బిల్డింగ్‌ చాంపియన్‌షిప్‌లో పట్టణానికి చెందిన మహ్మద్‌ అజారుద్దీన్‌ ప్రథమ ర్యాంక్‌ సాధించడం గర్వకారణమని రాష్ట్ర హ్యాండ్లూమ్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చింతా ప్రభాకర్‌ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అజారుద్దీన్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సమియొద్దీన్‌, మొబిన్‌ మోయద్దీన్‌, ఖలీంపటేల్‌ పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనకు కృషి

సిద్దిపేటరూరల్‌: టీబీ నిర్మూలనలో భాగంగా నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో తెలుసుకున్న అంశాలను గ్రామస్థాయిలో వివరిస్తానని గుర్రాలగొంది సర్పంచ్‌ శాతరాజుపల్లి ఆంజనేయులు అన్నారు. ఉమ్మడి మెదక్‌ జిల్లా నుంచి టీబీ ముక్త్‌ గ్రామ పంచాయతీలో భాగంగా బెంగుళూరులో నిర్వహించిన రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. శనివారం కార్యక్రమం ముగిసింది.

డ్రైవింగ్‌ లైసెన్సుల అందజేత

సదాశివపేట(సంగారెడ్డి): రాష్ట్ర హ్యాండ్లూమ్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చింతా ప్రభాకర్‌ సహకారంతో ఫ్రీ లెర్నింగ్‌ డ్రైవింగ్‌ లైసెన్స్‌లు పంపిణీ చేసినట్లు మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ చింతా గోపాల్‌ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 4, 7వార్డుల్లో 150 మంది యువకులకు వీటిని అందించారు. కార్యక్రమంలో నస్రీన్‌బేగం, విద్యాసాగర్‌రెడ్డి, చింతా సాయినాథ్‌, బిట్ల ప్రేమ్‌, పెద్ద నర్సింహగౌడ్‌, రఘుగౌడ్‌, కాశీగౌడ్‌, రాధాకృష్ణ, ఫయాజ్‌, కుమార్‌, హైమద్‌, నారాయణ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో లాభాలు

గజ్వేల్‌: ఆయిల్‌పామ్‌ సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని ఎఫ్‌డీసీ చైర్మన్‌ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌ మండలం అక్కారం పంచాయతీ పరిధిలో రైతు తోట లక్ష్మణ్‌ ఆయిల్‌పామ్‌ తోటను సిద్దిపేట రైతులు, ఉద్యానవన, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్‌ను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్‌, ఉద్యానవన శాఖ అధికారి సునీత, ఆయిల్‌ఫెడ్‌ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెల్లో గూడు కట్టుకుంటాం

- కొల్లూరులో లబ్ధిదారులకు రెండు పడకల ఇళ్ల పత్రాల అందజేత
- ఆనందం వ్యక్తం చేసిన మహిళలు


మంత్రి హరీశ్‌రావుతో ఆనందం పంచుకుంటున్న ఓ మహిళ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పేదోళ్ల ఇంటి కల నిజమైంది. వారి కళ్లలో ఆనందం కనిపించింది. తెల్లాపూర్‌ మున్సిపాలిటీ పరిధి కొల్లూరులో ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్‌ కాలనీ కొల్లూరు-1లో డబుల్‌ ఇళ్ల పత్రాలను శనివారం మంత్రి హరీశ్‌రావు లబ్ధిదారులకు అందించారు. దాంతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుంటామని తెలిపారు.

సొంతింటి కల నిజమైంది



సొంతింటి కల నిజం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌, మా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఇల్లు లేదనే బాధ ఉండేది. ఇప్పుడు అది తీరిపోయింది.
ఎం.జ్యోతి, జేపీ కాలనీ, పటాన్‌చెరు

చాలా సంతోషంగా ఉంది



ప్రభుత్వం మాకు రెండు పడకల ఇల్లు కేటాయించడం ఆనందంగా ఉంది. మేము సంపాదించిన డబ్బు అద్దెలకే సరిపోయేది. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుంది. కేసీఆర్‌కు అండగా ఉంటాం.
–అనిత, మయూరినగర్‌, రామచంద్రాపురం

పేదల ప్రభుత్వం



నిరుపేదల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ ఎంతో కృషి చేస్తున్నారు. పేదవారి కష్టాలు తెలిసి రెండు పడకల ఇల్లు నిర్మించి అందించారు. విలువైన స్థలంలో ఇల్లు కట్టి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.
– నజీమా బేగంఆసిఫ్‌నగర్‌

బీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



సొంతింటి కల నిజం చేసిన బీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. ప్రస్తుత పరిస్థితుల్లో పేదవాడు గజం స్థలం కూడా కొనలేని పరిస్థితిలో కేసీఆర్‌ ఎంతో విలువైన రెండు పడకల ఇల్లు కేటాయించడం చాలా ఆనందంగా ఉంది.
– అనసూయ, పురానాపూల్‌

సైబర్‌నేరాలపై అప్రమత్తం

అడిషనల్‌ డీసీపీ అడ్మిన్‌ అందె శ్రీనివాసరావు


మాట్లాడుతున్న అందె శ్రీనివాసరావు

ప్రశాంత్‌నగర్‌(సిద్దిపేట): సైబర్‌ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్‌ డీసీపీ అడ్మిన్‌ అందె శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్‌ నేరాలు, సోషల్‌ మీడియాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్‌ మీడియాలో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా వేధిస్తే షీటీమ్‌ పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. డయల్‌ 100, షీటీమ్‌ వాట్సప్‌ 8712667434, మహిళా పోలీస్‌ స్టేషన్‌ 8712667435 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జకీరా సుల్తానా, మహిళా పోలీస్‌ స్టేషన్‌ ఇన్‌స్పెక్టర్‌ దుర్గ, వన్‌ టౌన్‌ ఎస్‌ఐ నర్సింగరావు పాల్గొన్నారు.

వైన్స్‌ సిట్టింగ్‌ రూంలో ఘర్షణ


గాయపడిన గోప్యా

చిన్నశంకరంపేట(మెదక్‌): వైన్స్‌ సిట్టింగ్‌ రూంలో జరిగిన ఘర్షణలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లిలో చోటుచేసుకుంది. శనివారం గవ్వలపల్లి తండాకు చెందిన గోప్యా ఓ వైన్స్‌ సిట్టింగ్‌ రూంలో మద్యం సేవించడానికి వెళ్లాడు. అక్కడికి గవ్వలపల్లిలో జరిగిన పెళ్లి వేడుకకు హాజరైన తూప్రాన్‌కు చెందిన షాదుల్ల, శైలన్‌ వచ్చి మందు తాగారు. ఈ క్రమంలో గోప్యాకు షాదుల్లా, శైలన్‌ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో గోప్యా తలకు తీవ్రగాయమైంది. విషయం తెలుసుకున్న గవ్వలపల్లి గ్రామస్తులు తూప్రాన్‌కు చెందిన యువకులను చితకబాది పోలీసులకు అప్పగించారు. గోప్యాను మెదక్‌ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నారాయణ తెలిపారు.

మత్తులో విచక్షణ కోల్పోయిన తండ్రి

ఉయ్యాలను తన్నడంతో పసికందు మృతి


బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి

పెద్దశంకరంపేట(మెదక్‌): మద్యం మత్తులో ఓ కన్న తండ్రి విచక్షణ కోల్పోయి ప్రవర్తించడంతో 45 రోజుల పసికందు మృతి చెందాడు. ఈ సంఘటన పెద్దశంకరంపేటలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దశంకరంపేటకు చెందిన చిమ్మ పున్నయ్య, శ్యామలకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. పెద్దకుమార్తె నిర్మలను మండల పరిధిలోని ఉత్తులూర్‌కు చెందిన జన్ముల రమేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. నిర్మల ఇటీవల జశ్వంత్‌(45 రోజులు)కు జన్మనివ్వడంతో తల్లిగారి ఇంటికి వచ్చింది. శుక్రవారం సాయంత్రం కొడుకును చూడటానికి రమేష్‌ అత్తగారింటికి వచ్చాడు. రాత్రి మద్యం సేవించి అత్తమామలతో గొడవ పడ్డాడు. తాగి ఉన్నాడని కొడుకు వద్దకు వెళ్లొద్దన్నందుకు రమేష్‌ ఆగ్రహించాడు. బాబు పడుకున్న ఉయ్యాలను బలంగా తన్నాడు. ఇదే సమయంలో భార్యాభర్తల మధ్య పెనుగులాట జరగడంతో బాలుడు మృతి చెందాడు. నిర్మల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేటఎడ్యుకేషన్‌: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ప్రసాద్‌ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ కోర్సులలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఉంటే చాలన్నారు. ఈనెల 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6న కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

ఆరెకటికె, గౌడ సంఘాల తీర్మానం


తీర్మాన ప్రతులను అందజేస్తున్న నేతలు

గజ్వేల్‌: గజ్వేల్‌ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని స్థానిక ఆరెకటికె సంఘం, గౌడ సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి. ఆ ప్రతులను శనివారం మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి ఆయా సంఘాల నేతలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు నర్సింగరావు, రమేశ్‌, విఠల్‌, రాజా, రమేశ్‌, రేగొండ పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను నెరవేర్చుదాం


మాట్లాడుతున్న రాములునాయక్‌

సిద్దిపేటకమాన్‌: తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేర్చుదామని, సామాజిక తెలంగాణ సాధిద్దాం అని తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన జేఏసీ చైర్మన్‌, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం అన్నారు. తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొలిదశ, మలిదశ ఉద్యమంలో పోరాడి ప్రాణాలు వదిలిన అమరవీరుల కుటుంబాల కోసం ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ వేదిక పార్టీలకతీతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న ఆదిలాబాద్‌, 23న ఖానాపూర్‌లో 2వేల మందితో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమంలో అమరవీరులైన కుటుంబాలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. కొంత మందికే ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో రజాకార్ల పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాగరాజు, మహేందర్‌, జయంత్‌, నరేష్‌, వినయ్‌, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దుకాణ సముదాయానికి భూమి పూజ


భూమి పూజ చేస్తున్న వెంకటయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్‌ ప్రభుత్వ లక్ష్యమని మెదక్‌ ఉమ్మడి డీసీసీబీ డైరెక్టర్‌ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో దుకాణ సముదాయ భవన నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పీఏసీఎస్‌ ద్వారా మండల పరిధిలోని రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడానికి ఈ దుకాణ సముదాయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ వైస్‌ చైర్మన్‌ లింగాల రాజలింగారెడ్డి, డైరెక్టర్లు రాజిరెడ్డి, రవి, రమేష్‌, నాగులు, సీఈఓ రాజు, నాయకులు లింగం, శ్రీనివాస్‌, ప్రభాకర్‌, రంజిత్‌ పాల్గొన్నారు.

కార్మికులకు మోటార్‌ సైకిళ్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న రవికుమార్‌

ప్రశాంత్‌నగర్‌(సిద్దిపేట): బిల్డింగ్‌ అండ్‌ అదర్‌ కన్‌స్ట్రక్షన్‌ వర్కర్స్‌ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 5న నిర్వహించనున్న చలో లేబర్‌ కమిషనర్‌ కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలని ఫెడరేషన్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్‌ డిమాండ్‌ చేశారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్మికులకు మోటార్‌ సైకిళ్లు అందివ్వాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌కు పరిష్కారం చూపాలని, లేబర్‌ బీమా కార్డులకి దరఖాస్తు చేసుకోవడానికి వేలిముద్ర, కంటి చూపు ద్వారా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో రాములు, కనకయ్య, నరేష్‌, చంద్రం, యాదవ్వ, లక్ష్మి, సరిత, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

కొండపాక(గజ్వేల్‌): గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. కుకునూరుపల్లి హైస్కూల్లో స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో సర్పంచ్‌ పాల్కంపల్లి జయంతి సహకారంతో రెండు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రఘోత్తంరెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్‌ మల్లం ఐలయ్య, డివిజన్‌ అగ్నిమాపక కేంద్ర అధికారి సురేశ్‌కుమార్‌, ఎస్సై పుష్పరాజ్‌, ఇంచార్జి హెచ్‌ఎం బాలకిషన్‌, నరేందర్‌, అజీమొద్దిన్‌ పాల్గొన్నారు.

పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళన


ధర్నా చేస్తున్న మృతుని కుటుంబసభ్యులు

కొమురవెల్లి(సిద్దిపేట): పోలీసుల తీరును నిరసిస్తూ మండల పరిధిలోని పోసాన్‌పల్లి గ్రామస్తులు శనివారం ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. నెల రోజుల క్రితం గ్రామానికి చెందిన ఎర్రబోయిన రాకేష్‌ అదే గ్రామానికి చెందిన మైనర్‌ను ప్రేమించాడు. బాలిక కుటుంబ సభ్యులు రాకేష్‌ను ఇంట్లో ఎవరు లేని సమయం చూసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంలో పోలీసులు డబ్బులు తీసుకొని నిందితులకు సహకరిస్తున్నారని గ్రామస్తులు ధర్నా చేపట్టారు. రాకేష్‌ తల్లిదండ్రులు పోలీస్‌ స్టేషన్‌ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని రోడ్డుపై బైఠాయించారు. చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి జోక్యం చేసుకొని న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై సీఐని వివరణ కోరగా.. ఇది మైనర్‌కు సంబంధించిన విషయమని, మృతుడికి ఇంతకుముందే పోలీసులు కౌన్సెలింగ్‌ ఇచ్చారని, చట్టప్రకారం చర్యలుంటాయన్నారు.

ఆడుకోవడానికి వెళ్లి అనంతలోకాలకు..

వాహనం ఢీకొని చిన్నారి మృతి


చిన్నారి కృష్ణ మృతదేహం

శివ్వంపేట(నర్సాపూర్‌): బొలేరో వాహనం ఢీకొని చిన్నారి మృతిచెందిన సంఘటన మండల పరిధి గోమారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాజస్తాన్‌కు చెందిన రేఖ బంగ్గారాం దంపతులు జీవనోపాధి నిమిత్తం సంవత్సరం క్రితం గోమారం గ్రామానికి వచ్చారు. మనోహరాబాదు– చిన్నగొట్టిముక్ల ప్రధాన రహదారి పక్కన కిరాణ దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. వీరికి కూతుళ్లు అనిత, కృష్ణ(3), కొడుకు రోహిత్‌ ఉన్నారు. శనివారం సాయంత్రం చిన్నారి కృష్ణ ఎదురింట్లో ఆడుకోవడానికి వెళ్లింది. తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా మనోహరాబాద్‌ నుంచి నర్సాపూర్‌ వైపు వేగంగా వస్తున్న బొలేరో ట్రాలీ వాహనం ఢీకొట్టింది. కృష్ణ తలకు బలమైన గాయం కావడంతో సూరారంలో నారాయణ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహన డ్రైవర్‌ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య


తలారి అంజయ్య (ఫైల్‌)

కౌడిపల్లి(నర్సాపూర్‌): అప్పుల బాధతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కౌడిపల్లి మండలం దేవులపల్లిలో జరిగింది. శనివారం ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన తలారి అంజయ్య(42)వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేస్తుంటాడు. తల్లి, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతేడాది కూతురు పెళ్లి చేయడంతోపాటు కొత్తగా ఇల్లు కట్టుకున్నాడు. ఇందుకోసం తెలిసిన వారివద్ద అప్పు తీసుకున్నాడు. అదేవిధంగా డ్వాక్రా సంఘంలో రూ.5లక్షల వరకు రుణం చెల్లించాల్సి ఉంది. తనకున్న ఎకరం పొలంలో గతేడాది పంట సరిగా రాకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక బాధపడేవాడు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత పాత ఇంటివద్ద పడుకుంటానని తల్లి దేవమ్మకు చెప్పి వెళ్లాడు. శనివారం ఉదయం అంజయ్య ఉరి వేసుకొని చనిపోయి ఉండటం చూసిన పక్కింటి వారు కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడి కుమారుడు నిఖిల్‌ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చెరువులో దూకి..


గాలి చరణ్‌ (ఫైల్‌)

నర్సాపూర్‌ రూరల్‌: చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నర్సాపూర్‌ రాయరావు చెరువు వద్ద చోటుచేసుకుంది. నర్సాపూర్‌ ఎస్సై శివకుమార్‌ తెలిపిన వివరాలు. నర్సాపూర్‌ మండలం తుజాల్‌పూర్‌ గ్రామానికి చెందిన గాలి చరణ్‌ (31) శుక్రవారం రాత్రి ఫ్రెండ్స్‌ వాట్సాప్‌ గ్రూప్‌లో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మెసేజ్‌ పెట్టి లోకేషన్‌ షేర్‌ చేశాడు. అనంతరం నర్సాపూర్‌ రాయరావు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. చరణ్‌కు ఉద్యోగం లేకపోవడంతో పాటు కుటుంబ సమస్యలు ఉండడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్నేహితులు తెలిపారు. శనివారం ఉదయం చెరువులో నుంచి శవాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాత పెన్షన్‌ విధానం పునరుద్ధరించాలి


సభ్యత్వం నమోదు చేస్తున్న తిరుపతి

నంగునూర(సిద్దిపేట): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్‌) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి డిమాండ్‌ చేశారు. శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులను రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రఘువర్దన్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు జయపాల్‌యాదవ్‌, శ్రీకాంత్‌రెడ్డి, రామిరెడ్డి, గోవర్దన్‌, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌, రాములు, గోపాల్‌రెడ్డి, సతీష్‌ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి


సంగమేష్‌ (ఫైల్‌)

హత్నూర(సంగారెడ్డి): కుంటలో నుంచి బోరు మోటారు తీస్తున్న క్రమంలో విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర మండలం నవాబుపేట గ్రామం శివారులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇతర ప్రాంతానికి చెందిన వేణు తన వ్యవసాయ భూమి కోసం నారాయణకుంటలోని నీటి గుంతలో ఏర్పాటు చేసిన బోరు మోటారు చెడిపోయింది. దీనిని బయటకు తీసేందుకు నవాబుపేటకు బడంపేట సంగమేష్‌(45) మరో ఇద్దరు కూలీలతో కలిసి వెళ్లాడు. మోటారుకు విద్యుత్‌ ప్రసారమై సంగమేష్‌ షాక్‌కు గురయ్యాడు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య మంజుల, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబానికి భూ యజమాని నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్‌ చేశారు.

సెల్‌ఫోన్‌ చార్జింగ్‌ పెడుతూ..


మల్లికార్జున్‌ మృతదేహం

అక్కన్నపేట(హుస్నాబాద్‌): సెల్‌ఫోన్‌ చార్జింగ్‌ పెడుతూ విద్యుదాఘాతంతో ఓ కూలి మృతిచెందాడు. ఈ ఘటన అక్కన్నపేట మండలం గౌరవెల్లి రిజర్వాయర్‌ కట్ట వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న కూలీల గుడిసెల్లో చోటుచేసుకుంది. ఎస్సై తాండ్ర వివేక్‌, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నెల్లూరు జిల్లా అనంతసాగర్‌ మండలం పడమటికంభంపాడు గ్రామానికి చెందిన దూడల మల్లికార్జున్‌(32) 20రోజుల క్రితం గౌరవెల్లి రిజర్వాయర్‌ కట్ట కింది భాగంలో బండరాళ్లు పేర్చే పనులు చేసేందుకు వచ్చాడు. రోజు మాదిరిగా పనులు ముగిసిన తర్వాత గుడిసెల వద్దకు వచ్చాడు. శుక్రవారం అర్ధరాత్రి సెల్‌ఫోన్‌ చార్జింగ్‌ పెడుతున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. అతన్ని హుస్నాబాద్‌ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివేక్‌ పేర్కొన్నారు.

క్లుప్తంగా

శివాలయంలో జలాభిషేకం



జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

రేగోడ్(మెదక్): కొన్ని రోజులుగా వర్షాల జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం మండల కేంద్రంలోని గోకర్ణేశ్వర శివాలయంలో వర్షాలు బాగా కురవాలని గ్రామస్తులు శివుడికి జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

ఉచిత వైద్య శిబిరం

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిధిలోని గౌతోజిగూడెం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సీఎంఆర్ ఆస్పత్రి వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఆస్పత్రులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వేణుకుమార్, డాక్టర్ రియాజ్, సీఎంఆర్ పీఆర్ఓ దుర్గా ప్రసాద్‌రెడ్డి, కోఆర్డినేటర్ రాజ్ నారాయణ, వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, కార్యదర్శి నందిని తదితరులు పాల్గొన్నారు.

మదన్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలని రేపు పాదయాత్ర

వెల్దుర్తి(తూప్రాన్): బీఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికే తిరిగి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 4న నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి కోరారు. వెల్దుర్తి ఎంపీపీ ఛాంబర్‌లో వారు మాట్లాడారు. మదన్‌రెడ్డికి మద్దతుగా ఈ నెల 4న ఉదయం 9 నుంచి వెల్దుర్తి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి మెల్లూర్ పోచమ్మతల్లి ఆలయం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, బాబు నాయకులు పాల్గొన్నారు.

భవనాల పరిశీలన

రామాయంపేట(మెదక్): రామాయంపేట రెవెన్యూ డివిజన్ మంజూరైన దృష్ట్యా కార్యాలయం ఏర్పాటుకు శనివారం మున్సిపల్ చైర్మన్ జితేందర్, ఇతర అధికారులు భవన సదుపాయం కోసం పట్టణంలో పర్యటించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ భవనం రెవెన్యూ డివిజన్ కార్యాలయంతో పాటు ఇతరత్రా కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ విషయమై చైర్మన్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, సహకార సంఘం చైర్మన్ చంద్రం, తహసీల్దార్ రజని, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి దేవరాజ్, ఆర్ఐ రాజు, వార్డెన్లు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి బీజేపీ కృషి

కౌడిపల్లి(నర్సాపూర్): తండాల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ నాయకుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని సలాబత్‌పూర్ మర్రిచెట్టుతండా గిరిజనులు మురళీయాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాకేశ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మోమిన్ తదితరులు పాల్గొన్నారు.

4న చలో మెదక్

నిజాంపేట(మెదక్): ఈనెల 4న మెదక్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో జరిగే హలో మాదిగ చలో మెదక్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి శివనూరు సిద్ధరాములు, మండల కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రత్యేక ఆడిట్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో 2022 – 23 జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై డీఆర్డీఏ అడిషనల్ పీడీ విరోజ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్‌ను నిర్వహించారు. ఈ మేరకు గ్రామాల్లో సోషల్ ఆడిట్ చేసిన సిబ్బంది చెక్ చేసిన పనుల వివరాలను ఆఫీసర్లకు చదివి వినిపించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ప్రభాకర్, సంపత్, ఎంపీడీఓ రాజేందర్, ఏపీఓ శ్రీనివాస్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చేగుంటలో వైఎస్సార్ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వెల్దుర్తిలో వైఎస్సార్ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

జిల్లా వ్యాప్తంగా శనివారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలు, ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్ పాలన కొనసాగిందని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేశాం

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేశామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కులవృత్తులకు గత నెలలో 400 మందికి ఆర్థిక సాయం చేసేందుకు ఎంపిక చేశామని, సెప్టెంబర్ నెలలో మరో 400 మందిని ఎంపిక చేసి ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. నర్సాపూర్‌లో 250 డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేయించి ఆన్‌లైన్‌లో అర్హులను ఎంపిక చేసి పంపిణీ చేస్తామని, నియోజకవర్గానికి మూడు వేల గృహలక్ష్మి ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కాగా నర్సాపూర్‌లో ఎంపిక చేసిన స్థలంలో అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించేందుకు స్థలం కేటాయిస్తామని వివరించారు. గతంలో ఇచ్చిన హామీలో ఆర్టీసీ డిపో నిర్మాణం పూర్తి చేశామన్నారు. జమిలి ఎన్నికల విధానం మంచిదేనని, ఇది తన వ్యక్తి గత అభిప్రాయమని చెప్పారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఇతర నాయకులు ప్యాక్స్ చైర్మన్లు రాజుయాదవ్, వెంకట్‌రాంరెడ్డి, పార్టీ నాయకులు శేఖర్, రామాగౌడ్, నర్సింగ్‌రావు, హబీబ్‌ఖాన్, భిక్షపతి, ఆంజనేయులుగౌడ్, ఇబ్రహీం, కృపాచారి పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామ దేవతల దయతో నియోజకవర్గం పాడి పంటలతో సస్యశ్యామలం కావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సదాశివపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం పురోహితులు మెట్టురాములుశర్మ, మహేశ్వరశర్మ సిద్దాంతి ఆధ్వర్యంలో ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ రాజునాయక్, సర్పంచ్ శోభనర్సింగారావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామస్తులు తాటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సభ్యులు సమావేశానికి రావాలి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నవనీత



మాట్లాడుతున్న ఎంపీపీ నవనీత

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పురం నవనీతరవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి పలు శాఖల అధికారులతో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మొక్కుబడిగా హాజరయ్యారు. కాగా ఎలాంటి తీర్మానాలు, నిర్ణయాలు లేకుండా సాదాసీదాగా సమావేశం నిర్వహించారు. వచ్చే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, డీటీ శ్రీకాంత్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ పథకాలు

- పాపన్నపేట సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చందనరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ చందన

పాపన్నపేట(మెదక్): ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ చందన పిలుపు నిచ్చారు. శనివారం ఎంపీపీ చందన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో రూపకల్పన చేస్తున్న పథకాలు నిజమైన అర్హులకు అందినప్పుడు ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ అక్రమంగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారని మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, డాక్యా తండా సర్పంచ్ హీరాలాల్ ఆరోపించారు. డాక్యా తండాలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని ఏళ్ల తరబడి మొత్తుకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో కోటి వృక్ష రక్షణ నిర్వహించామని ఎంపీడీఓ జగదీశ్వరచారి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్‌చారి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ కిషన్ తదితరులు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ గియాసున్నీసాబేగం పరిశీలించారు. ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, సర్వేయర్ రవీందర్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో బీఎల్ఓలు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించారు. మండలంలోని ధర్మాసాగర్, మహ్మద్‌నగర్ గ్రామాల్లో తహసీల్దార్ ఆంజనేయులు ఓటరు నమోదును పరిశీలించారు. దీంతో పాటు భుజిరంపేట, కూకుట్లపల్లి, మనంతయపల్లి తండాల్లో డిప్యూటీ తహసీల్దార్, రాయిలాపూర్, నాగ్సాన్‌పల్లిలో ఆర్ఐ శ్రీహరి, ముట్రాజ్‌పల్లి, రాజిపేటలో సర్వేయర్ మొగులయ్య ఓటరు నమోదును పరిశీలించారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని రాంపూర్, సీతానగర్, అప్పాజీపల్లి గ్రామాల్లో తహసీల్దార్ సతీశ్ పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వరలక్ష్మి పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): ఎన్నికల సంఘం ద్వారా నూతన ఓటర్ నమోదు అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 51,52,53 పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. తహసీల్దార్ గఫర్ మియ, ఆర్ఐ ప్రభాకర్, బీఎల్ఓలు ఉన్నారు.

రెగ్యులరైజ్ చేయండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

మెదక్ మున్సిపాలిటీ: ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని మెదక్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ

శివ్వంపేట(నర్సాపూర్): అమృత్ మహోత్సవంలో భాగంగా మండల బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల వద్ద మట్టిని సేకరిస్తున్నారు. అనంతరం బీజేపీ నాయకుడు సింగాయిపల్లి గోపి ఆధ్వర్యంలో చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపిస్తామని బీజేపీ నాయకుడు గోపి అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గుర్తు కోసం అమృత వాటిక నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ దాత దశరథరామిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

రేపు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నర్సాపూర్: ఈనెల 14న ఏఐటీయూసీ జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం చెప్పారు. ఆయన శనివారం పలువురు కార్మికులు, యూనియన్ నాయకులతో కలిసి మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు నందం తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని ఏపీజీవీబీలో క్యాషియర్‌గా పనిచేస్తున్న భూమయ్య బదిలీపై వెళ్తుండడంతో ఉద్యోగులు, సిబ్బంది ఆయనను సన్మానించారు. ఫీల్డ్ ఆఫీసర్ వినయ్‌కుమార్, సిబ్బంది, ముసాపేట సర్పంచ్ అంజిరెడ్డి, యాదగిరి తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని, ఆపదలో ఉన్న ఎంతో మంది జీవితాలకు అండగా నిలుస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత పేర్కొన్నారు. శనివారం మనోహరబాద్ మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి పాల్గొన్నారు.

తల్లి, బిడ్డలకు పౌష్టికాహారం అవసరం



చిన్నశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి

చిన్నశంకరంపేట(మెదక్): తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లులు సమతుల ఆహారం తీసుకోవడం, పిల్లలకు అదనపు ఆహారం తినిపించడం అలవర్చుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనురాధ, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, పాఠశాల హెచ్ఎం ప్రవీణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజన పోషకాహారంపై వివరించారు. ఈ సందర్భంగా మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత, ఆయా లక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఈఓను బర్తరఫ్ చేయండి

- టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ



మెదక్: మాట్లాడుతున్న మ్యాడం బాలకృష్ణ

మెదక్: ఏడుపాయల దేవస్థానంలో ఈఓ శ్రీనివాస్‌ను వెంటనే బర్తరఫ్ చేయాని టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, పీసీసీ నాయకుడు సుప్రభాత్‌రావు అన్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా దుర్గామాతా ఆలయానికి చెందిన బంగారాన్ని ఇంట్లో పెట్టుకోవటం సరికాదన్నారు. ఆలయంలో ఒక్కో కొబ్బరికాయను రూ.50లకు విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నా.. పట్టించుకోవడంలేదని అన్నారు. ఆలయంలో జరిగే ప్రతీ అవినీతి వెనక ఈఓ హస్తం ఉందని, అతడిపై చర్యలు తీసుకోవాలని లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

తరలింపు వెనుకున్నదెవరు?

చిన్నశంకరంపేట(మెదక్): వనదుర్గమాత బంగారం తరలింపు వెనుక ఉన్నవెవరో తేల్చాలని బీఆర్ఎస్ నాయకులు, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్ డిమాండ్ చేశారు. శనివారం సర్పంచ్ రాజిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. దేవన్నకు తెలిసే బంగారం తరలింపు జరిగిందని ఈఓ శ్రీనివాస్ చెప్పడంతో ఆయన ప్రమేయంపై కూడా అనుమానాలు ఉన్నాయన్నారు. సమావేశంలో జంగరాయి పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పడాల సిద్ధిరాములు, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, మనోజ్, భిక్షపతి(గుడ్డు), బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ జీవన్, బీఆర్ఎస్ యువజన నాయకులు కరుణకర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

సస్పెండ్ చేయాలి

కొల్చారం(నర్సాపూర్): నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడ్డ ఏడుపాయల ఈఓను సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా బంగారాన్ని ఇంట్లో పెట్టుకోవడంపై మండిపడ్డారు. సంబంధిత అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ, ధ్వజస్తంభ, లింగమయ్య, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్దాంతి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు మెట్టురాములు శర్మ వేదపండితులు ఆవాహిత దేవతాపూజ, దేవతా హవనం, రుద్ర, మన్యు హవనం, విశేష నవగ్రహ హవనం, ధాన్యదివాసము, ఫల పుష్పాదివాసలు శయ్యాదివాసము తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శోభనర్సింగారావు, వీరయ్య, మత్స్య సహకారం సంఘం అధ్యక్షుడు రాయగిరి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **5న మండల కేంద్రాల్లో నిరసనలు**

మెదక్ కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ఈనెల 5న మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బసవరాజు అన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రం శనివారం పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటికీ పంచి పెట్టారు. నారాయణ, శేఖర్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

హవేళీఘనపూర్(మెదక్): కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 5న మండల కేంద్రం హవేళీఘనపూర్‌లో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రం హవేళీఘనపూర్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఏసోబు, సత్యనారాయణ, శ్రీను, శేఖర్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **శిఖర ప్రతిష్ఠ వేడుకలు**

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలోని కేశునాథ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ వేడుకలను శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాలలో రాష్ట్ర ట్రెడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో సర్పంచ్ అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

◆ **పోలింగ్ స్టేషన్ల పరిశీలన**

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఓటరు జాబితా పక్కాగా ఉండాలని ఇరిగేషన్ డీఈ, చిలప్‌చెడ్ మండల ఎన్నికల అధికారి జగన్నాథం అన్నారు. శనివారం ఆయన మండలంలోని చిట్కుల్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను, బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **క్షీరాభిషేకం**

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీఓఏలు శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఓఏలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జెడ్పీవైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, వీఓఏల జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్, ఉపాధ్యక్షులు అశోక్, దశరథ్, సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్‌లోకి చేరికలు**

మెదక్ మున్సిపాలిటీ: హవేళీఘనాపూర్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బూరుగుపల్లి గ్రామం నుంచి బీజేపీ, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌తో పాటు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **మొక్కల పెంపకం అందరి బాధ్యత**

శివ్వంపేట(నర్సాపూర్): మొక్కల పెంపకం అందరి బాధ్యత అని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోమారం గ్రామంలో బాల వికాస్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింహరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బాల వికాస్ ప్రతినిధి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

◆ **మొక్కుబడిగా డీఎస్సీ**

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మొక్కుబడిగా డీఎస్సీ చేపడుతుందని తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గాలి అనిల్‌కుమార్ ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చౌరస్తాలో చేపట్టిన ఒక్కరోజు నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

◆ **చెక్కు అందజేత**



రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన మక్కల యాదలక్ష్మికి బీసీ కార్పొరేషన్ కింద మంజూరైన రూ. 1 లక్ష చెక్కును శనివారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆమెకు అందజేశారు. కౌన్సిలర్ నాగరాజు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.